# 14

## ఆత్మ నివసించు గృహము ...

# గృహములో ప్రేమ

## (గలతీయులకు 5:22, 23)

ఎలా ఒక కుటుంబము విజయవంతమైన క్రైస్తవ గృహాన్ని కలిగియుంటుంది? ఒక గృహాన్ని సంతోషకరమైనదిగా చేసుకొనడానికి ఇప్పుడు ఎప్పుడు ఇవ్వబడిన ఒక మంచి సలహాను ఒక మాటలోనికి కుదిస్తే ఖచ్చితముగా ఆ మాట లేదా పదము "ప్రేమ" అనే మాటయై ఉంటుంది. మన గృహాలు విజయవంతమైనవిగా ఫలభరితమైనవిగా ఉండాలంటే అవి ప్రేమ స్వభ్వావమును కలిగి ఉండాలి.

పౌలు ఆత్మ ఫలముల యొక్క గుణలక్షణాల పట్టికను "ప్రేమ" అను పదములో ప్రారంభించినప్పుడు పౌలు క్రైస్తవ జీవితములోను – అదే విధముగా క్రైస్తవ గృహములోను – ప్రేమ యొక్క ప్రాధాన్యతను గుర్తించాడు. ఆయన ఇలా వ్రాశాడు, "అయితే ఆత్మ ఫలమేమనగా ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికత, ఆశానిగ్రహము" ఇట్టి వాటికి విరోధమైన నియమమేదియు లేదు (గలతీయులకు 5:22, 23).

పౌలు ప్రేమ అనే అంశముతో ప్రారంభించాడంటే ఆశ్చర్యపడనవసరం లేదు. క్రైస్తవ విశ్వాసములో ప్రేమయనేది ఒక ప్రాముఖ్యమైన పాత్రను వహించుచున్నది. దేవుని గూర్చిన వర్ణనలో ప్రేమ అనేది విస్తారమైనది. ఎందుకనగా "దేవుడు ప్రేమ" (1 యోహాను 4:8). మానవునితో దేవుని యొక్క సంబంధము అన్నింటికంటే పైగా ప్రేమచే వ్యక్తీకరించబడింది (యోహాను 3:16; 1 యోహాను 4:10; రోమీయులకు 5:8, 9). దేవుని చేత మనకు ఇవ్వబడిన రెండు గొప్ప ఆజ్ఞలేవనగా "... దేవుని ప్రేమించుడి" మరియు "నీ పొరుగువారిని ప్రేమించండి" (మత్తయి 22:37–39). క్రీస్తు శిష్యులముగా మనము పాటించవలసిన ముఖ్యమైన ఆజ్ఞ క్రీస్తు మనలను ప్రేమించుచున్నట్లు "ఒకరి నొకరము ప్రేమించుకొనుడి" (చూడు యోహాను 13:34, 35). 1 కొరింథీయులకు 13 ప్రకారము ప్రేమయనేది మనకు కలిగియున్న గుణము లేదా స్వభావము కంటే కూడ గొప్పది, "కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును; వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే" (1 కొరింథీయులకు 13:13) అని చెప్పుచూ పౌలు ఈ అధ్యాయాన్ని ముగించాడు.[1]

నేడు "ప్రేమ" అనే పదము అనేక విధానాలలో ఉపయోగించబడుతుంది! మనము సమాన దృష్టిలో నేను దేవున్ని ప్రేమిస్తూన్నా, నా స్నేహితులను ప్రేమిస్తూన్నా; నా పిల్లలను ప్రేమించుచున్నాను, నా తల్లిదండ్రులను ప్రేమించుచున్నాను, నా దేశాన్ని ప్రేమించుచున్నాను మనతోటి వారిని ప్రేమిస్తున్నాను, అనపకాయలను ప్రేమించుచున్నాను, షాపింగ్ చేయడం అంటే ఇష్టం, ఫుట్‌బాల్ అంటే నాకు ఇష్టం, మరియు టి. వి. చూడడమంటే కూడ ఇష్టము అని చెప్పతాము. ఈ విధమైన ఇతర ప్రేమలకు సంబంధించిన మన గృహన్ని ప్రేమ ఎలా

విజయవంతమైనదిగా చేయగలదు? గలతీయులకు 5:22, 23లో పేర్కొన్న ప్రేమను గూర్చి రెండు ప్రశ్నలకు సమాధానమును పాఠములో యిస్తున్నాం.

### ఆత్మఫలము యొక్క భాగమైన ప్రేమ ఏది?

మన వాక్యభాగంలో లేదా పాఠములో "ప్రేమ" అను పదము *agape*గా చూడగలము. ఇది దేవుడు మన కొరకు కలిగియున్న ప్రేమలాంటిది (యోహాను 3:16), మరియు మనము దేవుని కొరకును మరియు ఇతరుల కొరకును ఈ రకమైన ప్రేమను కలిగియుండవలసిన వారమైయున్నాము (మత్తయి 22:37-39). 1 కొరింథీయులకు 13లోను మరియు భర్త భార్యయెడల కలిగియుండవలసిన ప్రేమ అను పదము కూడ అదే రకమైన పదముగా ఉపయోగించబడింది (ఎఫెసీయులకు 5:25).

ఈ ప్రేమ ఎట్టిది? *Agape* అనునది మనము చూచినట్టయితే అది భావోద్వేగము కాదు, అట్టి ప్రేమ ఆజ్ఞాపించదగినది. అయితే భావోద్వేగ పూరితమైన ప్రేమ ఆజ్ఞాపించదగినది కాదు. అది సంకల్పముతో లేదా పూర్ణహృదయముతో జరిగించు ఒక ప్రక్రియ మాత్రమే - ఇది ఇతర వ్యక్తికి అనగా ప్రేమించిన వ్యక్తికి మేలైనది చేయుటకు నిశ్చయించుకొనుట. అటువంటిది కొన్ని ప్రవర్తనలలోనే కనిపిస్తుంది. వేరొక మాటలో చెప్పాలంటే, అగపే (ప్రేమ) అనగా ప్రేమించిన వారికి మేలైనది చేయటంకొరకైన నిబద్ధత. ఇటువంటి ప్రేమ దేవునికి అంగీకారమైన మరియు సంతోషకరమైన గృహాన్ని ఏర్పరుచుకొనుటకు సహకరించును.

*Agape* (ప్రేమ) యనేది బాహ్యాపరిస్థితులపై అనగా - అందము, వాంఛ, మంచితనము లేదా ప్రేమించబడిన వారి యొక్క యోగ్యతలపై ఆధారపడి యుండదు. మనము ముసలివారమైననూ, మన జుట్టు తెల్లగా మారిననూ లేదా రాలిపోయిననూ మనము ఒకప్పుడు కలిగియున్న అందమైన ముఖమును కోల్పోయినను, నొప్పులు వచ్చి శృంగారము తగ్గిపోయిననూ, ఈ అగపే ప్రేమ నిలిచియుండును.

ప్రేమించిన వారు అనగా సఖులైననూ, పిల్లలైననూ లేదా తల్లిదండ్రులలో ఎవరైననూ ప్రేమించలేనివారిగా నుండినను మరియు ఆమె లేదా అతడు మనము ఆశించిన మేరకు జీవించ లేకపోయినను, లేదా ఏదైనా తప్పు చేసినను ప్రేమయనేది కొనసాగును. ఇంకా, ప్రేమకు అర్హులుగా ఉండకపోయినను *అగాపే* ప్రేమ కొనసాగును.

మన ప్రేమకు యోగ్యులు కాని వారిని కూడ ప్రేమించుట ఎలా సాధ్యం? భార్య ప్రేమించునదిగా ఉండినప్పుడు భర్త తన భార్యకు బహుమతిని ఇచ్చినప్పుడు లేదా పిల్లలు విధేయులుగా మారి తమ గదులను శుభ్రపరచుకొని మరియు అందముగా మంచిగా బట్టలువేసుకొని మరియు ఆరాధన కార్యక్రమాలలో మంచిగా ఉండినప్పుడు కుటుంబములోని వారిని ప్రేమించుటయనేది చాలా సులభము. ఏది ఏమైనప్పటికి పిల్లవాడు రాత్రంతయు ఏడ్చినప్పుడు లేదా 6 సంవత్సరాల బాబు తల్లికి ఇష్టమైన పాత్రను పగలగొట్టినప్పుడు లేదా యువకులు తిరుగుబాటు చేస్తూ మాటవిననప్పుడు - మన కుటుంబ సభ్యులను ప్రేమించుటయనేది - చాలా కష్టమైనదిగా కన్పిస్తుంది. బాధ్యతా యుక్తమైన ఉద్యోగితో ఉండుటకు భాగస్వామి ఫిర్యాదు చేస్తూ ఉండినను, లేదా ఇంటిలో తన బాధ్యతలను నిర్లక్ష్యపరచిననూ లేదా వృద్ధులైన తల్లిదండ్రులు మొండికేసినప్పుడు, అటువంటప్పుడు మనము మన కుటుంబ సభ్యులను ప్రేమించగలమా? "అటువంటి ప్రేమ మానవునికి

కష్టమైనదని ఎవరైనా చెప్పవచ్చు" – నిజానికది అవాస్తవము! ఏది ఏమైనప్పటికి, ఏదైతే మానవ మాత్రులకు అసాధ్యమైనదో అది దైవికముగా సాధ్యమైనది! ఎందుకనగా మనలో పరిశుద్ధాత్ముడు నివసించుచున్నాడు. అయోగ్యమైన మానవాళి కొరకైన దేవుని ప్రేమ మనముందు మాదిరిగా ఉంది కాబట్టి దేవుడు ప్రేమించినట్లు మనము అందరిని ప్రేమించవచ్చు! చివరికి ప్రేమించబడటానికి అయోగ్యులైన వారిని కూడ ప్రేమించవచ్చు.

మనము అలా ప్రేమించినప్పుడు మనము మన కుటుంబ సభ్యుల పట్ల *agape* ప్రేమను వ్యక్తపరచుచున్నాము; అప్పుడు మన గృహము మనకును మరియు దేవునికిని ఇష్టమైనదిగా ఉండును.

**ఎలా అటువంటి ప్రేమ ఒక విజయవంతమైన గృహాన్ని ఉత్పన్నము చేయగలదు?**

*మొదటిగా, అగాపే ప్రేమ విజయవంతమైన గృహానికి దారితీయును. ఎందుకనగా అది మొదట, దేవుని యెడల చూపబడుతుంది.* ప్రభువు మాట ప్రకారము (మత్తయి 22:37; మార్కు 12:30; లూకా 10:27), "దేవునిని ప్రేమించుడి" అనేది మొట్టమొదటి ఆజ్ఞ. మన కుటుంబం పరిమాణములో ఎంతపెద్దదైనప్పటికిని మనము ఈ ఆజ్ఞను అంగీకరించవచ్చు. మనము చేయు ప్రతిదానిలో దేవునిని మొదట ఉంచుతూ మనము దేవునిని ప్రేమించవలసినవారమై యున్నాము. మనము మన గృహములో, వ్యాపారములో, పనిపాటలలో, మనవ్యక్తిగత సంబంధాలలో ఆయన చిత్తమును చేయడానికి కష్టపడుతూ, ప్రార్థించుట ద్వారా, ఘనపరచుట ద్వారా, ఆరాధించుట ద్వారా, ఆయన వాక్యమును చదువుతూ ధ్యానిస్తూ ఆయన విశ్వాస పూరితమైన పిల్లలముగా ఉంటూ అన్నింటిలో ఆయనను మొదట ఉంచి దేవునిని ప్రేమించవచ్చు. అప్పుడు మనము బలమైన మరియు సంతోషకరమైన గృహాన్ని కలిగియుండుటను గూర్చి నమ్మకము కలిగియుండవచ్చును. ఏ గృహమందైతే అన్నింటికంటే పైగా దేవుడు సన్మానించబడతాడో ఆ గృహమును గూర్చి మరి ఏది చెప్పబడినప్పటికిని, అట్టి గృహము విజయవంతమైనదిగా ఉండును.

*రెండవదిగా, agape ప్రేమ ఒక విజయవంతమైన గృహాన్ని ఉత్పన్నము చేయగలదు. ఎందుకనగా అది కలిసి నివసించడానికి అనుకూలమైన ప్రజలను సృష్టిస్తుంది.* 1 కొరింథీయులకు 13:4–8ఎ లో మనము ఈ క్రింది విధముగా చదవగలము,

> ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతివిషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వతకాలముండును ప్రవచనములైనను నిరర్థకములగును; భాషలైనను నిలిచిపోవును; జ్ఞానమైనను నిరర్థకమగును.

ఈ రకమైన గుణలక్షణాలు కలిగిన వారితో జీవించడము సులభతరము కాదా?

*మూడవదిగా, అగాపే ప్రేమ విజయవంతమైన గృహాన్ని ఉత్పన్నము చేయగలదు, ఎందుకనగా అది గృహములోని వారు ఒకరినొకరు సరియైన రీతిలో ఆదరించులాగున చేయును.* గృహములోని వారందరు తరచూ ఒకరితో నొకరు "నేను నిన్ను ప్రేమిస్తున్నాను"

అని తరచూ చెప్పుట మెచ్చుకొనునదిగా ఉండగా మన ప్రేమను క్రియలలో వ్యక్తపరచడం మరీ ప్రాముఖ్యమైనది. మనము మన కుటుంబాలలో యోహాను క్రైస్తవులను, "చిన్నపిల్లలారా మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము" (1 యోహాను 3:18) అని ప్రోత్సహించినట్లుగా మనమును మన గృహములో చేయవలెను. ప్రేమించువారి యొక్క ప్రేమ పూర్వకమైన వ్యవహార శైలిని బట్టి మనము తెలుసుకొనవచ్చునని 1 కొరింథీయులకు 13:4-8ఎలోని ప్రేమ యొక్క గుణలక్షణాలు సూచించుచున్నాయి!

ప్రేమ పూర్వకంగా వ్యవహరించుట మంటే ఏమిటి? గృహములోని అమ్మమ్మ నాన్నమ్మ, తాతయ్యలు తల్లి, లేదా తండ్రి, లేదా పిల్లలు ఇతరులచే ఆమె లేదా అతను ఆదరించబడాలని ఆశించిన రీతిలోనే వారు ఇతరులను ఆదరిస్తారని అని అర్థము (మత్తయి 7:12).

పెండ్లి మరియు కుటుంబ బాంధవ్యాలు అనేవి మానవ సంబంధాలన్ని మరియు గృహములోని మానవ సంబంధాలను నడిపించు నియమాలన్నియు కూడ గృహములో అన్వయింపదగినవని మనము అర్థము చేసుకొనవలసినవారమై యున్నాము. ఒకసారి నేను భార్యభర్తల సంబంధమును గూర్చి "చేయవలసిన" మరియు "చేయకూడని" అంశాలతో కూడిన ఒక పట్టిక తయారు చేయడానికి కొంత సమయాన్ని గడిపాను. కేవలము ఆ సంబంధాన్ని మాత్రమే అన్వయింపదగిన మరిదేనికిని అన్వయింపదగని "నియమాలను" గూర్చి ఆలోచించడానికి ప్రయత్నించాను. కానీ నేను దానిని సాధించలేక పోయాను. నేను ఆలోచించినది ప్రతిది కూడ భార్యభర్తల మధ్య మంచి సంబంధమును కోరుకొనుచున్నది. అదే విధముగా ఇతరులతో కూడ మంచి సంబంధమును కోరుకొనుచున్నది. వివాహములోను మరియు కుటుంబములోను మరియు వ్యక్తిగత సంబంధాలకు ప్రత్యేకమైన నియమాలు లేవు మన భర్తతోగాని లేదా భార్యతో గాని లేదా తల్లిదండ్రులతో లేదా పిల్లలతో మంచి సంబంధాలను కలిగియుండాలనుకుంటే దానిని మనము కలిగి జీవించాలనుకునే వారిని ఏవిధముగానైతే ఆదరిస్తారో అంతే దయగా మరియు ఆలోచన పూర్వకముగా వారిని కూడ ఆదరించాలి.

ఒకసారి ఈ విధానమును గూర్చి ఆలోచించుదాము: మనము ఎవరికైనా వివాహము చేయాలనుకుంటే మనము దానిని ఎలా చేస్తాము? మనము ఎవరితోనైనా స్నేహితులముగా ఉండాలంటే మనము దానిని ఎలా జరిగిస్తాము? మనము మన మంచి స్నేహితులను ఎలా ఆదరిస్తాము? మన మంచి స్నేహితులను మనమెట్లు ఆదరిస్తామో అదేవిధముగా మనము తల్లిదండ్రుల పట్ల మరియు భాగస్వామి పట్ల మరియు పిల్లల పట్ల వ్యవహరించినట్టయితే మనము వారి పట్ల ప్రేమ పూర్వకముగా వ్యవహరించిన వారమగుదుము.

దానికి బదులు, కుటుంబములో ప్రతివ్యక్తి తన సొంత ఆసక్తికర ఆసక్తి విషయాలను సాధించుకొను విషయాటలో స్వార్థముగా ఉంటూ, కుటుంబములోని మరెవరి అవసరాలను కూడ పరిగణలోనికి తీసుకొనకుండ ఉండు కుటుంబములో ప్రేమ లేదన్న విషయం చాలా స్పష్టముగా కన్పిస్తుంది. ప్రజలు చాలా సూటిగా క్రమము లేకుండా ఒకరినొకరు మాట్లాడుకొంటూ వినువారిని వారిమాటలు ఎట్లు గాయపరుస్తున్నాయో అని ఆలోచించకుండా మాట్లాడినప్పుడు ప్రేమ యొక్క లోటు రుజువు అవుతుంది. పిల్లలు తల్లిదండ్రుల పట్ల అమర్యాధగా మాట్లాడుచూ వారిపై తిరుగుబాటు చేసినప్పుడు వారు తల్లిదండ్రులను ప్రేమించలేదని తెలుస్తుంది. తల్లిదండ్రులు పిల్లల అవసరాలు నిర్లక్ష్యము చేసి పిల్లలను

నిర్లక్ష్యము చేసి వారిని అనవసరముగా విమర్శించినప్పుడు తల్లిదండ్రులు అగపే ప్రేమను చూపించుటలేదు. పిల్లలు పెద్దవారైన తరువాత వారు తమ తల్లిదండ్రుల క్షేమమును గూర్చి అక్కర లేనప్పుడు వారు తల్లిదండ్రులను ప్రేమించలసినంతగా ప్రేమించడం లేదని తెలుపుతున్నారు. అదేవిధముగా తల్లిదండ్రులు తమ యొక్క కోరికలను బలవంతముగా తమ పెరిగిన పిల్లలపై మరియు మనవళ్ళు మనవరాళ్ళపై రుద్దుటవలన వారు వారి *agape* ప్రేమను కలిగియుండలేదు.

ఏది ఏమైనప్పటికి కుటుంబములోని వారందరు అన్ని పరిస్థితులలోను ప్రేమగా వ్యవహరించుటకు తనవలనైనంత మట్టుకు ప్రయత్నించిన యెడల, ప్రతివారితో సరిగా వ్యవహరించినప్పుడు గృహం వృద్ధిచెందును. అట్టి గృహం సంతోషంగా నుండును. అది విడాకులు లేకుండా కొనసాగును, అది దేవుని సంతోషపరుచును మరియు అది ఇతరులతో క్రీస్తు ప్రేమను ప్రదర్శించును.

*నాలుగవదిగా,* అగాపే *ప్రేమ ఒక విజయవంతమైన గృహానికి నడిపించును, ఎందుకనగా అట్టి ప్రేమ ప్రాథమికముగా సమర్పణతో కూడినది.* దేవుడు మనలను ప్రేమించుచున్నాడు. మనకు మేలైనది చేయుటకు ఆయన నిబద్ధత కలిగియున్నాడు. మనము దేవునిని ప్రేమించవలసిన వారమైయున్నాము. కాబట్టి మనమాయన చిత్తమును చేయుటకు నిబద్ధత కలిగియుండాలి. భర్త భార్యను ప్రేమించవలసిన వాడైయున్నాడు; అనగా దీనిలో అతడు ఆమెకు లోబడవలసిన అవసరము కూడ దాగియుంది. తల్లిదండ్రులు పిల్లలను ప్రేమించాలి, మరియు తమ తల్లిదండ్రులను పిల్లలు ప్రేమించవలెను. వేరొక మాటలలో చెప్పాలంటే వారు ఒకరికొకరు లోబడియుండాలి. ప్రతి గృహము – అది చిన్నదైనను – పెద్దదైనను సరే ఈ రకమైన ప్రేమతో నిండవలసినదై యున్నది. అనగా మంచి ఆదర అభిమానాలు, మరియు దేవునికి మనుష్యునికి మంచి చేయాలనే దృఢ నిశ్చయతగల ప్రేమను కలిగిన గృహము "విజయవంతమైన" గృహమని పిలువబడును.

ఈ పాఠములు ఒంటరిగా ఉన్నవారిని మరియు అలాగే వివాహమైన వారికిని అన్వయింపదగినది. ఏది ఏమైనప్పటికి *agape* ప్రేమయనేది ఒక సమర్పణ, అట్టిది ప్రేమకున్న ప్రత్యేక గుణమును బట్టి అనగా భార్యభర్తలు ఒకరికొకరు కలిగియున్న ప్రేమను ప్రత్యేకపరచి చూపవలెను.

ఒక పురుషుడు మరియు స్త్రీ పెండ్లిచేసుకొన్నప్పుడు, వారు ఒకరికొకరు లోబడాలి. నిబద్ధత కలిగియుందురు. "వివాహములో నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అనే మాట యొక్క అర్థము, "నేను నన్ను నీకు లోపరుచుకొనుచున్నాను; నన్ను నేను నీకు అప్పగించుకొనుచున్నాను అని చెప్పుటయే!" ఇట్టి నిబద్ధత మరిదేనికంటే కూడ వివాహాన్ని స్థిరముగా ఉంచుతుంది. అటువంటి నిబద్ధతలోపము అనేక విడాకులను సృష్టించుచున్నది.

నా భార్య స్టేట్ యూనివర్శిటిలో వివాహముపై జరుగుతున్న కొన్ని క్లాసులకు హాజరైంది. అక్కడ వారి ప్రొఫెసర్ ఆధునికి ప్రపంచములో గృహము పథనమగుటను గూర్చి చర్చించాడు. గృహం సజీవంగా ఉండాలంటే, వివాహంలోని భాగస్వాములు ఒకరియెడల ఒకరును, వివాహం పట్లను గొప్పగా సమర్పించుకొనుట అవసరం అని చెప్పిన విషయం నా భార్యకు ఆశ్చర్యాన్ని కలిగించింది. కలసికట్టుగా ఉండే వివాహాలకంటే విడిపోయిన వివాహాలలో సమస్యలు ఉండవు. విఫలమైన వివాహంలోని ఒకరు సమర్పించుకోనందున అలా జరుగగా,

వివాహంలో జంట సమర్పితులైనందున వివాహం స్థిరకాలం నిలుచునని చెప్పాడు.

మనము ఈ మూల్యాకనంతో మనం పూర్ణమనస్సుతో ఏకీభవించవచ్చు. క్లిష్టమైన పరిస్థితులు రావచ్చు. భావాలనేవి మనలను మోసగించును. శృంగారమనేది కోమలమైన పుష్పము. మనము దానిని ఎల్లప్పుడు సజీవముగా నుంచుటకు ప్రయత్నించవలెను. కాని అలా ప్రయత్నించే సమాయాలలో అది వాడిపోవచ్చు. అటువంటి సమాయాలలో వివాహాన్ని బలముగా ఉంచునది ఏది? కేవలము *agape* ప్రేమపై ఆధారపడిన నిబద్ధత మాత్రమే వివాహాన్ని కలిపి యుంచును. మనమాయన వాక్యాన్ని గౌరవించినట్లు దేవుడు మనలను నడిపించవలెను. ప్రతి భార్య తన భర్తకు లోబడవలెను. వివాహములో యిరువురు భాగస్వాములు వివాహము పట్ల నిబద్ధత కలిసియుండవలెను. ఇట్టి నిబద్ధతయనేది భార్య భర్తలను విశ్వాసులుగాను మరియు కలిసియుండునట్లు చేయును.

## ముగింపు

ఈ పాఠములో, ప్రాథమిక ఉపోద్ఘాతమేమనగా, క్రైస్తవులలో చేకూర్చబడిన గృహము గలతీయులకు 5:22, 23లో మాట్లాడిన ఆత్మఫలమును ఫలించుము. అదే గృహాన్ని విజయవంతమైనదిగా చేయును.

పౌలు ఆత్మ ఫలమును దాని స్వభావములను గూర్చి వ్రాస్తున్నప్పుడు "ప్రేమ" అను ఆత్మ ఫలమును అన్నింటికంటే మొదటిగా లేదా ముందు ఉంచుట అనేది బహుశ అనుకొనకుండా జరిగియుండవచ్చు. 1 కొరింథీయులకు 13లో సూచించిన ప్రకారము అతడు ప్రేమ – ప్రాముఖ్యమైనదనుకొనుటలో ఎటువంటి సందేహములేదు. ఏదేమైనప్పటికి, ప్రేమను ఆ పట్టికలో ముందుగా ఉంచడానికి బహుశ ఆయన వేరొక కారణమును కూడ కలిగియుండవచ్చు. ఆయన ప్రేమ అను గుణమును ఘనమై స్వభావముగా చూచియున్నాడు (1 కొరింథీయులకు 13:4–8ఎ); గలతీయులకు 5:22, 23లోని ఆత్మ ఫలము యొక్క స్వభావ గుణలక్షణాలలో ప్రేమను పెట్టుటకు కారణము బహుశ అది క్రిందనున్న తక్కిన గుణ లక్షణములన్నింటిని కూడ క్రూడీకరించుచున్నందువలనై యుండవచ్చును. ఉదాహరణకు, ఒకడు "ప్రేమించ" కలిగినవాడైనప్పుడే, దయతోను, ఓపికగా, మంచితనముగా మరియు విశ్వాసముగాను మరియు సాత్వికముగాను మరియు ఆశానిగ్రహము కలిగి ఉండగలడు, లేదా విషయ భాగముగల వాక్యముగా చూడబడియుండవచ్చును. బహుశ పౌలు ఈ విధముగా చెప్పుచుండియుండవచ్చు: "ఆత్మ యొక్క ఫలమైన ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము అనునట్టివి స్పష్టమగుచున్నవి."

ఒకనిని ప్రేమించకుండ ఎవరు క్రైస్తవ జీవితమును విజయవంతముగా నడిపించలేరు. అలాగే ప్రేమ లేకుండా ఒక విజయవంతమైన క్రైస్తవ గృహమును కూడ కొనసాగించలేము లేదా నిర్వహించలేము.

మీ గృహము ప్రేమచే నిర్వహించబడాలి. మీరు మీ హృదయములో మీ సమస్తమైన హృదయముతోను, ఆత్మతోను, మనస్సుతోను మీ దేవునిని ప్రేమించుచున్నారో లేదో చూచుకొనండి. గృహములో మరియు గృహమునకు వెలుపలన ఒకతను వలే తన తోటివారిని ప్రేమించుటలో తప్పక కొనసాగండి. ప్రేమచే నిర్వహించబడు ఒక గృహమును నిర్మించుటకు

అట్టి ప్రేమ నిన్ను కలిమియందును లేమియందును కూడా నీ సహధర్మచారిణి లేదా సహధర్మచారుణికి మేలైనదే చేయునట్లుగా నిన్ను నీవు నీ భార్య లేదా భర్తకు లోబరుచుకొనమని కోరుచున్నది. అప్పుడు నీవు దేవునికి ప్రీతికరమైన, మానవులకు దీవెనకరమైన సంతోషమైన మరియు సంతృప్తికరమైన గృహమును కలిగియుండవచ్చు.

నీవు ప్రేమించవలసినవాడవైయున్న విధముగా ప్రేమించుటకు ముందు నిన్ను నీవు క్రీస్తునకు లోబరచుకొనవలసినవాడివై యున్నావు. కాబట్టి ఆయనయందు నిలిచిన వారియందు పరిశుద్ధాత్మ నివసించును మరియు, వారు ఆత్మ ఫలమును ఫలియించగలరు.

## ప్రేమ

"ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును, ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు; అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించుకొనదు; త్వరగా కోపపడదు; అహంకారమును మనస్సులో సహించుదు. దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటిని తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును; అన్నిటిని ఓర్చును" (1 కొరింథీయులకు 13:4–7; NIV).

---

సూచన

[1]ఇతర వాక్యభాగాలలోను మరియు 1 కొరింథీయులకు 13లోను ప్రేమను ఇతర ఆత్మీయ కృపావరములతో కలిపి చెప్పబడినప్పుడు, ప్రేమ ఒక ప్రాముఖ్యమైన పాత్రను ఆక్రమించుచుండును లేదా ఆత్మీయ వరముల చిట్టాల్లో ప్రారంభములోగాని (గలతీయులకు 5:22, 23) లేదా చివర్లో గాని (2 పేతురు 1:5–7; కొలస్సీయులకు 3:12–14) ఉంచబడుతూ ప్రేమ యొక్క ప్రాముఖ్యతను జ్ఞాపకము చేయుచున్నది.